




# కరీంనగర్ యశోదా ఆస్పత్రిలో రోబోటిక్ యూరాలజీ సేవలు

స్థానికంగానే కిడ్నీ వ్యాధులకు
ప్రత్యేక కన్సల్టేషన్ ప్రారంభం
డాక్టర్ కౌశిక్ అమన్చర్ల
యశోద హాస్పిటల్






# కాలువలు ఇలా..
# నీరు పారేది ఎలా!


- మూలవాగు కాలువల్లో పిచ్చిమొక్కలు
- ఉపాధి హామీ పనుల్లో తొలగించాలని రైతుల ఆందోళన

కొనరావుపేట, జూలై.14(ప్రజాజ్యోతి) కొనరావుపేట మండలం నిమ్మపల్లి, గ్రామంలోని మూలవాగు కాలువల్లో పిచ్చిమొక్కలు, గడ్డి విపరీతంగా పెరిగిపోవడంతో నీటి ప్రవాహానికి అంతరాయం ఏర్పడుతోందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు ఆలస్యమైన నేపథ్యంలో కాలువలను వెంటనే శుభ్రం చేసి ఉపాధి హామీ పనుల్లో చేర్చాలని డిమాండ్ చేస్తున్నారు.

**నీరు రావడం లేదు**

ఈ ఏడాది ఎల్నినో ప్రభావంతో వర్షాలు లేకపోవడంతో చెరువులు, బావులు అడుగంటాయి. ప్రభుత్వం నీళ్లు వదిలినా కాలువల్లో పెరిగిన పిచ్చిమొక్కల

# రేషన్ బియ్యం లో నూ క లేక్కువ.
# అం డే దేట్లా. తినే దే ట్లా





కాల్వశ్రీరాంపూర్ జూలై 14 (ప్రజా జ్యోతి) కాల్వ శ్రీరాంపూర్ మండలంలో. ప్రజల కడుపు నింపడం కోసం రేషన్ షాపుల ద్వారా ప్రతినెల పంపిణీ చేసే రేషన్ బియ్యం లో. నూకల శాతం ఎక్కువగా ఉండడంతో. ఆ బియ్యాన్ని వండడం ఎట్లా. తినేది ఎట్లా. అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .మండలంలో ప్రతినెల కొన్ని టన్నుల బియ్యాన్ని రేషన్ ద్వారా పంపిణీ చేస్తుంటారు. ఈ బియ్యం లో ఎక్కువ శాతం నూకలు ఉండడంతో. మహిళలకు వండటానికి ఇబ్బందిగా మారింది. ఎలాగోనో తిప్పలపడి వండిన అన్నము ముద్ద కావడంతో. సక్రమంగా తినలేక అర్ధాకర్తో ఉండవలసి వస్తుందని వాపోతున్నారు. బీద బలహీన వర్గాల ప్రజలు సన్నబియ్యాన్ని కొనుక్కొని తినేందుకు ఆర్థిక స్తోమత లేదని అందరూ సన్నబియ్యం తినాలి అని సహుద్దేశ ంతో. కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వం .రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యాన్ని అందించింది .దీనితో బడుగు బలహీన వర్గాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అయినప్పటికీ కొందరు ఇవేమీ బియ్యమని ప్రభు త్వంపై విమర్శలు చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత. అధికారులు. ప్రజాప్రతిని దులు.చర్య తీసుకుని రేషన్ బియ్యం లో నూకలు లేకుండా చూసి. మంచి బియ్యాన్ని సరఫరా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణాన్ని వేగంగా పెంచాలి

: జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

..తగ్గుతున్న భూగర్భ జలాల దృష్ట్యా రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు చైతన్యపరచాలి

...ఆయిల్ పామ్ సాగు, పంటల ప్రణాళికపై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్




# ఏసీబీ వలకు చిక్కిన మున్సిపల్ ఏఈ

- రూ.2 లక్షల లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడిన అధికారి
-.రంగంపల్లిలోని అద్దె నివాసంలోనే ఏసీబీ వల
- ఇంటి సోదాల్లో రూ.32.31 లక్షల నగదు స్వాధీనం
-మున్సిపల్ కార్యాలయంలో ఇంజినీరింగ్ రికార్డుల తనిఖీ
-పూర్తి వివరాలు వెల్లడించిన ఏసీబీ డీఎస్పీ మహేందర్ రెడ్డి



# ఏసీబీ వలకు చిక్కిన మున్సిపల్ ఏఈ

- రూ.2 లక్షల లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడిన అధికారి
-. రంగంపల్లిలోని అద్దె నివాసంలోనే ఏసీబీ వల
- ఇంటి సోదాల్లో రూ.32.31 లక్షల నగదు స్వాధీనం
-మున్సిపల్ కార్యాలయంలో ఇంజనీరింగ్ రికార్డుల తనిఖీ
-పూర్తి వివరాలు వెల్లడించిన ఏసీబీ డీఎస్పీ మహేందర్ రెడ్డి



**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 14 ప్రజాజ్యోతి:** పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో అసిస్టెంట్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న కల్లేపల్లి సతీష్ కుమార్ మంగళవారం అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా చిక్కాడు. కాంట్రాక్టర్‌కు సంబంధించిన తుది బిల్లును ప్రాసెస్ చేసి అధికారిక ఆమోదం కోసం పంపించేందుకు రూ.2 లక్షల లంచం డిమాండ్ చేసి స్వీకరిస్తున్న సమయంలో, పెద్దపల్లి పట్టణంలోని రంగంపల్లి ప్రాంతంలో ఆయన అద్దెకు ఉంటున్న నివాసంలోనే కరీంనగర్ ఏసీబీ అధికారులు వలపన్ని పట్టుకున్నారు. ఏసీబీ వెల్లడించిన వివరాల ప్రకారం, తెనుగువాడ హిందూ శ్మశానవాటికతో పాటు కునారం రోడ్డులోని శ్మశానవాటిక అభివృద్ధి పనులకు సంబంధించిన సుమారు రూ.12.28 కోట్ల విలువైన తుది బిల్లును టెలంగాణ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీయూఎఫ్ఐడీసీ), హైదరాబాద్‌కు ఆమోదం కోసం పంపించేందుకు కాంట్రాక్టర్ నుంచి లంచం డిమాండ్ చేసినట్లు అధికారులు తెలిపారు. ఫిర్యాదు అందడంతో పక్కా ప్రణాళికతో ఉచ్చుపన్ని, లంచం స్వీకరిస్తున్న సమయంలో నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి అరెస్టు అనంతరం రంగంపల్లిలోని ఆయన అద్దె నివాసంలో సోదాలు నిర్వహించిన ఏసీబీ అధికారులు రూ.32,31,900 నగదును స్వాధీనం చేసుకున్నారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, ఈ నగదు భూమి కొనుగోలుకు సంబంధించిన లావాదేవీల కోసం ఉంచినట్లు తెలుస్తోంది. అయితే నగదు మూలాలు, లావాదేవీలకు సంబంధించిన పూర్తి వివరాలపై ఏసీబీ అధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. అనంతరం ఏసీబీ బృందం పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయానికి చేరుకుని ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించిన ఫైళ్లు, బిల్లులు, ఒప్పంద పత్రాలు, ఇతర రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించింది. కేసు దర్యాప్తులో భాగంగా పలు కీలక పత్రాలను స్వాధీనం చేసుకుని పరిశీలిస్తున్నట్లు సమాచారం. తదనంతరం ఏసీబీ డీఎస్పీ మహేందర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు. నిందితుడి వద్ద నుంచి రూ.2 లక్షల లంచం నగదు స్వాధీనం చేసుకున్నామని, ఇంటి సోదాల్లో రూ.32.31 లక్షల నగదు లభ్యమైందని, కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసి కరీంనగర్‌లోని ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానంలో హాజరుపరుస్తామని తెలిపారు. భద్రతా కారణాల దృష్ట్యా ఫిర్యాదుదారుడి వివరాలను గోప్యంగా ఉంచినట్లు పేర్కొన్నారు. ఈ ఘటనతో పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో ఒక్కసారిగా కలకలం రేగింది. ఏసీబీ అధికారులు ఇంజినీరింగ్ విభాగంలో జరిగిన పనులు, బిల్లుల ప్రాసెసింగ్, ఇతర లావాదేవీలపై అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది.



# శీతల భవాని ఉత్సవాల్లో పాల్గొన్న పెద్దపల్లి డీసీపీ భూక్య రామ్ రెడ్డి



**ధర్మారం జూలై14(ప్రజా జ్యోతి న్యూస్):** ధర్మారం మండలం కొత్తూరు గ్రామంలో ఘనంగా నిర్వహించిన శీతల భవాని అమ్మవారి ఉత్సవాల్లో పెద్దపల్లి డీసీపీ భూక్య రామ్ రెడ్డి, పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, ఏఎంసీ చైర్మన్ రూపుల నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, కుల పెద్దలు, మహిళలు కోలాటాలు, నృత్యాలతో అతిథులకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డీసీపీ భూక్య రామ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను నిర్వహించుకోవడంతో పాటు శాంతి భద్రతలకు సహకరించాలని కోరారు. ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరగేలా పోలీసులు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. శీతల భవాని అమ్మవారిని దర్శించుకునేందుకు పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడగా, ఉత్సవాలు ఆధ్యాత్మిక వాతావరణంలో వైభవంగా కొనసాగాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్యా సంగీత ఆంజనేయులు, ఉపసర్పంచ్ సామల నాగభూషణం, వార్డు సభ్యులు ఆలయ కమిటీ సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు ,మహిళలు యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అమావాస్య సందర్భంగా అన్నప్రసాద వితరణ

**సుల్తానాబాద్: జూలై 14( ప్రజా జ్యోతి)** శ్రీ అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో అమావాస్య సందర్భంగా మంగళవారం సుల్తానాబాద్ పట్టణంలోని శ్రీ సంతాన వేణుగోపాలస్వామి దేవాలయంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ప్రేమతో అన్నప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ, ప్రతి అమావాస్య రోజున ఈ సేవా



కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేటలో సీతాల భవాని వేడుకలు



**ఎల్లారెడ్డిపేట జూలై 14 (ప్రజా జ్యోతి )**ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో బంజారా సేవాలా సంఘం ఆధ్వర్యంలో శీతల భవానిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి బంజారా సంఘ నాయకులు పాల్గొన్నారు.

# రాచర్ల తిమ్మాపూర్ లో దొంగలు పట్టా పగలు చోరీకి యత్నం

**ఎల్లారెడ్డిపేట జూలై 14 ప్రజా జ్యోతి** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల తిమ్మాపూర్ గ్రామంలో మంగళవారం రోజు మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో రుద్రవరం సత్యనారాయణ ఇంట్లో చోరీకి ప్రయత్నించినట్టు తెలిసింది. గుర్తుతెలియని దుండగులు తాళాలు పగలగొట్టినట్టు తెలిసింది. ఇంటి యజమాని వలస వెళ్లిన కారణంగా తాళం వేసి ఉన్నాయని స్థానికులు తెలిపారు. పోలీసులు క్లూస్ టీంలతో దర్యాప్తు ప్రారంభించారు.

# రెండు లక్షల బీమా చెక్కు అందజేసిన నా నాస్కబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు



**గంభీరావుపేట జూలై 14 (ప్రజా జ్యోతి);** గంభిరావు పేటమండల కేంద్రంలో కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్ వారు గత రెండు నెలల క్రితం దాసరి దేవరాజు అనే రైతు అనారోగ్యంతో మృతి చెందగా బ్యాంకులో పీఎం జె జె బి వై ఇన్సూరెన్స్ ఉండగా మంగళవారం ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన కింద రెండు లక్షల రూపాయలు చెక్కును నాఫ్స్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు గారి చేతుల మీదుగా దాసరి దేవరాజు కుటుంబ సభ్యులైన అతని భార్య దాసరి చంద్రకళ కి చెక్కు అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ సురభి ప్రవీణ్ రావు మరియు ఫీల్డ్ ఆఫీసర్ దుర్గం, సొసైటీ సీఈవో సందుపట్ల రాజిరెడ్డి, అక్కపల్లి నాగరాజు లు పాల్గొన్నారు.

# 26వవార్డు,27వార్డులో,బి.ఎల్.ఓ,వద్దఓటునమోదు చేసియిస్తున్న బీజేపీనాయకుడు, రేగుల. శ్రీకాంత్



**వేములవాడ,జులై,14:ప్రజాజ్యోతి.** వేములవాడ పట్టణంలోని26వ వార్డ్,27,వవార్డ్లో "సర్" పక్రియ లో భాగముగా ఓటు నమోదు కార్యక్రమంనుబీజేపీనాయకులు రేగుల .శ్రీకాంత్,ఓటరలకు అవ గహ నకలిపిస్తూ,బి.ఏల్,ఓ,బైరినేని .పద్మల క్ష్మణ్,రావుతో, కలిసి ఓటునవె ాదుకార్యక్రమము నుము మ్మురగ ా చేయుచు న్నారు. ఈనెల24 వతేదీవరకేగడువుఉన్నంద ున,ప్రజలుత్వ రగా ఓటునమోదుచేయిం చుకోవాలిఅనివార్డులోప్రచారంచే యుచుఅవ గహన కలిపిస్తున్నారు. ఈకా ర్యక్రమంలో డాక్టర్.వెంకటేశం, మామిండ్ల.రాజు,వార్డ్,ప్రజలుపాలుగోన్నరు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరు

**: ఎస్ఎఫ్ఐ**




**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 14 (ప్రజాజ్యోతి):** సచివాలయం ముట్టడి కార్యక్రమానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా కమిటీ ఖండించింది. జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బకాయిలు విడుదల కాకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మామిడిపల్లి అరవింద్, నాయకులు గంప నరేష్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల్లో వ్యాధులను ముందుగానే గుర్తించి చికిత్స అందించాలి

**– జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వై. పవిత్ర**



**పెద్దపల్లి ప్రతినిధి, జూలై 14 ప్రజాజ్యోతి:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వై. పవిత్ర అధ్యక్షతన రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం (ఆర్‌బీఎస్‌కే) సిబ్బందితో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వై. పవిత్ర మాట్లాడుతూ, 18 సంవత్సరాల లోపు పిల్లల్లో పుట్టుకతో వచ్చే లోపాలు, వ్యాధులు, వైకల్యాలు, పోషకాహార లోపాలను ముందుగానే గుర్తించి సకాలంలో చికిత్స అందించడం ఆర్‌బీఎస్‌కే కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. అర్హులైన పిల్లలకు ఉచిత వైద్యం, అవసరమైన శస్త్రచికిత్సలు అందేలా అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. అలాగే పిల్లల ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ నిరంతరం ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ శ్రీరాములు, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ కిరణ్‌కుమార్, డాక్టర్ సంజనేష్‌కుమార్, ఆర్‌బీఎస్‌కే వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కూరగాయల పంటలతో రైతులకు అధిక లాభాలు

**-- మండల ఉద్యానవన విస్తరణ అధికారి బి. రాము**



**పెద్దపల్లి ప్రతినిధి, జూలై 14 ప్రజాజ్యోతి:** పెద్దపల్లి మండలంలోని బందంపల్లి, ఆపన్నపేట శివార్లలో సాగు చేస్తున్న కూరగాయల తోటలను మండల ఉద్యానవన విస్తరణ అధికారి బి. రాము మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు సంప్రదాయ పంటలైన వరి, పత్తి, మొక్కజొన్నలతో పాటు పంట మార్పిడి విధానాన్ని అనుసరించి ప్రత్యామ్నాయంగా కూరగాయలు, పండ్ల తోటలు, ఆయిల్‌పామ్ సాగు చేపట్టాలని సూచించారు. మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉన్న ఉద్యాన పంటలను సాగు చేయడం ద్వారా రైతులు అధిక ఆదాయం పొందడంతో పాటు ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని తెలిపారు. బోర్లు, బావుల కింద డ్రిప్ సేద్యంతో ఉద్యాన పంటలను సాగు చేస్తే నీటి వినియోగం తగ్గడంతో పాటు అధిక దిగుబడులు సాధించవచ్చని పేర్కొన్నారు. కూరగాయల సాగులో మల్చింగ్ పద్ధతిని తప్పనిసరిగా పాటించాలని, దీనివల్ల కలుపు నివారణతో పాటు తేమ సంరక్షణ జరిగి దిగుబడి పెరుగుతుందని వివరించారు. టమాట, మిర్చి, వంకాయ కూరగాయల నారును ప్రభుత్వం 100 శాతం సబ్సిడీతో అందజేస్తోందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా రైతులకు పంట మార్పిడి, ప్రత్యామ్నాయ పంటల సాగుపై పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో రైతులు పొలం శ్రీనివాస్, దామోదరి శ్రీనివాస్, సంపత్‌తో పాటు పలువురు కూరగాయల సాగుదారులు పాల్గొన్నారు.

# మానసిక వికలాంగుల పాఠశాలకు బియ్యం, నిత్యావసర సరుకులు, పండ్లు పంపిణీ





**ధర్మారం,జులై14(ప్రజా జ్యోతి న్యూస్):**పీపుల్స్ యువసేన 892/2025 సర్వ్ టు సొసైటీ సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని స్ఫూర్తి మానసిక వికలాంగుల పాఠశాలకు 50 కిలోల బియ్యం,నిత్యావసర సరుకులు,విద్యార్థులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పీపుల్స్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మేకల సంజీవరావు మాట్లాడుతూ సమాజానికి సేవ చేయడంలో యువత ఎల్లప్పుడూ ముందుండాలని,దేశం పట్ల, ప్రజల పట్ల సామాజిక బాధ్యతతో సేవా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. పెద్దపల్లిలో ఎన్నో ఏళ్లుగా మానసిక వికలాంగుల విద్యార్థులకు సేవలందిస్తున్న స్ఫూర్తి పాఠశాల యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందిస్తూ, తమ వంతు సహాయంగా ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. భవిష్యత్తులో యువత చెడు మార్గాలకు దూరంగా ఉండి సన్మార్గంలో పయనిస్తూ వ్యక్తిగత లక్ష్యాలను సాధించడంతో పాటు సామాజిక సేవలోనూ చురుకుగా పాల్గొనాలని సూచించారు. అనంతరం రక్తదానం యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ, పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో పీపుల్స్ యువసేన అధ్యక్షుడు మేకల సంజీవరావు 19వ సారి స్వచ్ఛందంగా రక్తదానం చేసి యువతకు ఆదర్శంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో పీపుల్స్ యువసేన అధ్యక్షుడు మేకల సంజీవరావు, మండల ఉపాధ్యక్షుడు ఎలువాక రమేష్, జంగ కుమార్, బండి సుమన్, మహేందర్, స్ఫూర్తి మానసిక వికలాంగుల పాఠశాల నిర్వాహకులు మొగిలి, ఉపాధ్యాయులు సౌజన్య, శారదా,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# హిందూ సమాజ సంఘటితం కోసం పనిచేస్తాం

**–బజరంగదళ్ ప్రఖండ కమిటీ నియామకం..**



**పెద్దపల్లి ప్రతినిధి, జూలై14 ప్రజాజ్యోతి:** హిందూసమాజ సంఘటన కోసం అహర్నిశలు సేవా, సురక్ష, సంస్కార్ నినాదంతో పనిచేయాలని విశ్వహిందూ పరిషత్ జిల్లాకార్యదర్శి నాగులమల్యాల సత్యం, బజరంగదళ్ జిల్లా సహ సంయోజక్ జంజుపెల్లి దిలీప్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సంతోషిమాతా దేవాలయంలో జరిగిన సమావేశంలో బజరంగదళ్ పెద్దపల్లి ప్రఖండ నూతన కమిటీ నియామకం జరిపారు. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ, మన సంస్కృతి, సాంప్రదాయాలు కాపాడే విషయంలో సైనికులుగా ముందు నిలవాలని లవ్ జిహాద్, గోరక్ష, మందిరాల రక్షణ బజరంగదళ్ బాధ్యతని తెలిపారు. హనుమంతుని స్ఫూర్తితో పెద్దపల్లి ప్రఖండలో ప్రతీ గ్రామంలో గ్రామరక్షక దళం..అదే బజరంగదళం పేరుతో బజరంగదళ్ కమిటీలు వేయాలని అన్నారు. అనంతరం బజరంగదళ్ పెద్దపల్లి కన్వీనరుగా బోలవేణ మణిదీప్, కో కన్వీనరుగా గుమ్మడి చందు, ఆంజనేయులు, గోరక్షా ప్రముఖ్ గా రాజం శివ, సహ ప్రముఖ్ గా వంశీ, విద్యార్థి ప్రముఖ్ గా గుమ్మడి సిద్ధు, సురక్షా ప్రముఖ్ గా శివ, సప్తహిక్ మిలన్ ప్రముఖ్ గా వేల్పుల సంతోష్ ను నియమించారు. ఈ సమావేశంలో నాయకులు బొమ్మకంటి రవి తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లా బియ్యమే దించుకోవాలి

- సుల్తానాబాద్ గోదాంల వద్ద రైస్‌మిల్లర్ల ఆందోళన
- ఇతర జిల్లాల బియ్యం స్వీకరణతో స్థానిక మిల్లులకు తీవ్ర నష్టం
- డిమాండ్లు నెరవేర్చకపోతే ఉద్యమం ఉద్ధృతం చేస్తామని హెచ్చరిక



సుల్తానాబాద్, జూలై 14:(ప్రజా జ్యోతి) పెద్దపల్లి జిల్లాలో మిల్లింగ్ చేసిన బియ్యానికే సుల్తానాబాద్ పెగ్గ గోదాంలో ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పెద్దపల్లి జిల్లా రైస్‌మిల్లర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రైస్‌మిల్లర్లు ఆందోళన చేపట్టారు. సుల్తానాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలోని పెగ్గ గోదాంల వద్ద నిరసన చేపట్టిన అనంతరం గోదాం అధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు మోరపల్లి తిరుపతిరెడ్డి, నగునూరి అశోక్ మాట్లాడుతూ, సుల్తానాబాద్ గోదాంలో పెద్దపల్లి జిల్లాలోని రైస్‌మిల్లుల్లో మిల్లింగ్ చేసిన బియ్యాన్ని మాత్రమే స్వీకరించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ఇతర జిల్లాల నుంచి కూడా బియ్యాన్ని ఇదే గోదాంలో దించుకోవడంతో పెద్దపల్లి జిల్లా మిల్లర్లకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో సుమారు 140 రైస్‌మిల్లులు ఉన్నప్పటికీ, స్థానికంగా ఉత్పత్తి చేసిన బియ్యాన్ని పూర్తిస్థాయిలో గోదాంలో దించుకునే అవకాశం లేకపోవడం వల్ల మిల్లర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇతర జిల్లాల బియ్యం అధికంగా స్వీకరిస్తుండటంతో తమ ఉత్పత్తిలో మూడోవంతు కూడా గోదాంలో దించుకోలేని పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. దీంతో నిల్వలు పేరుకుపోవడంతో పాటు రవాణా, నిర్వహణ వ్యయాలు పెరిగి మిల్లర్లపై అదనపు భారం పడుతోందని వివరించారు. ఈ సమస్యను ఇప్పటికే ఎఫ్‌సీఐ అధికారుల దృష్టికి, అలాగే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని, అయినప్పటికీ ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం లభించలేదని పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా రైతులు పండించిన ధాన్యంతో మిల్లింగ్ చేసిన బియ్యానికే స్థానిక గోదాంలో ప్రాధాన్యం కల్పించాలని, ఇందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. డిమాండ్లను ప్రభుత్వం, సంబంధిత అధికారులు పట్టించుకోకపోతే ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఇకపై ఇతర జిల్లాలకు చెందిన బియ్యాన్ని సుల్తానాబాద్ గోదాంలో దించేందుకు ప్రయత్నిస్తే తీవ్ర స్థాయిలో అడ్డుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రైస్‌మిల్లర్ల ప్రతినిధులు ఎడవల్లి జైపాల్ రెడ్డి, చీటీ కేశవరావు, పురుషోత్తంరావు, ముత్యాల రాజన్న, వెంగళ్‌రావు, సముద్రాల ధర్మేందర్, పళ్ళ వాసు, ఐతు రమేష్, చకిలం మారుతి, మాడూరి ప్రసాద్, కర్ర శంకర్‌రెడ్డి, తిరుపతి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, విద్యాసాగర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ యశోదా ఆస్పత్రిలో రోబోటిక్ యూరాలజీ సేవలు

## స్థానికంగానే కిడ్నీ వ్యాధులకు ప్రత్యేక కన్సల్టేషన్ ప్రారంభం

## డాక్టర్ కౌశిక్ అమన్చర్ల యశోద హాస్పిటల్



కరీంనగర్ టౌన్ జులై 14( ప్రజా జ్యోతి )కరీంనగర్ ప్రాంత ప్రజలకు అత్యాధునిక రోబోటిక్ యూరాలజీ, కిడ్నీ మార్పిడి సేవలు మరింత చేరువయ్యాయి. రోగుల సౌకర్యార్థం హైదరాబాద్ సోమాజిగూడలోని యశోదా హాస్పిటల్స్ ఆధ్వర్యంలో నగరంలో ప్రత్యేక కన్సల్టేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఆస్పత్రి కన్సల్టెంట్ యూరాలజిస్ట్, కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ డాక్టర్ కౌశిక్ అమన్చర్ల తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కిడ్నీ, ప్రోస్టేట్, మూత్రాశయం, మూత్రనాళాల వ్యాధుల చికిత్స కోసం ఇకపై హైదరాబాద్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే నిపుణుల సలహాలు, ఆధునిక చికిత్సా విధానాలపై అవగాహన, ఫాలోఅప్ సేవలు పొందవచ్చన్నారు. తమ ఆస్పత్రిలో కిడ్నీ, ప్రోస్టేట్ క్యాన్సర్లు, పెద్దదైన ప్రోస్టేట్ (బీపీహెచ్), మూత్ర ఆపుకోలేని సమస్యలతో పాటు పిల్లల యూరాలజీ వ్యాధులు, మగవారి సంతానలేమికి సమగ్ర చికిత్స అందిస్తున్నట్లు డాక్టర్ కౌశిక్ చెప్పారు. రోబోటిక్ టెక్నాలజీ ద్వారా క్యాన్సర్‌ను తొలగిస్తూ ఆరోగ్యకరమైన కిడ్నీ భాగాన్ని సురక్షితంగా కాపాడవచ్చన్నారు. అలాగే రోబోటిక్ రాడికల్ ప్రోస్టెటెక్టమీ ద్వారా తక్కువ రక్తస్రావం, తక్కువ నొప్పితో రోగులు వేగంగా కోలుకుంటారని వివరించారు. వయసు పైబడిన వారు కూడా తగిన జాగ్రత్తల నడుమ కిడ్నీ దానం చేయవచ్చని, తమ ఆస్పత్రిలో 81, 71 ఏండ్ల వయసున్న వృద్ధుల నుంచి విజయవంతంగా కిడ్నీ మార్పిడి చేశామని గుర్తుచేశారు. వ్యాధులను ముందుగానే గుర్తిస్తే మెరుగైన చికిత్స అందించవచ్చని సూచించా. ఈ సమావేశంలో యశోదా హాస్పిటల్స్ కార్పొరేట్ రిలేషన్స్ సీనియర్ మేనేజర్ జి.సుధీర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# పోయిన మొబైల్ ఫోన్లు మళ్లీ బాధితుల చేతికి

- కరీంనగర్ వన్‌టౌన్ పోలీసుల మెగా ఆపరేషన్
- సీఈఐఆర్ టెక్నాలజీతో పోలీసుల వేట
- రూ.12 లక్షల విలువైన 31 మొబైల్ ఫోన్లు రికవరీ



కరీంనగర్ క్రైం, జూలై 14, (ప్రజాజ్యోతి): పోయిన మొబైల్ ఫోన్లు తిరిగి పొందడంలో కరీంనగర్ వన్‌టౌన్ పోలీసులు మరోసారి తమ ప్రతిభను చాటుకున్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ (సీఈఐఆర్) పోర్టల్ ద్వారా గుర్తించిన రూ. 12 లక్షల విలువైన 31 మొబైల్ ఫోన్లను పోలీసులు రికవరీ చేసి బాధితులకు తిరిగి అప్పగించారు. మంగళవారం కరీంనగర్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో టౌన్ ఏసీపీ వెంకటస్వామి పాల్గొని బాధితులకు మొబైల్ ఫోన్లను స్వయంగా అందించారు. తమ విలువైన వస్తువులు తిరిగి దక్కడంతో బాధితులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా టౌన్ ఏసీపీ వెంకటస్వామి మాట్లాడుతూ.. ప్రజలు మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వెంటనే ఆలస్యం చేయకుండా సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాగే సీఈఐఆర్ పోర్టల్‌లో మొబైల్ వివరాలు నమోదు చేసుకోవడం ద్వారా పోయిన ఫోన్‌ను గుర్తించే అవకాశాలు మరింత మెరుగుపడతాయని తెలిపారు. మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితుల ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించిన వన్‌టౌన్ పోలీసులు, సీఈఐఆర్ పోర్టల్ సహాయంతో మొబైళ్ల ఐఎంఈఐ నంబర్ల ఆధారంగా వాటిని ట్రేస్ చేశారని వివిధ ప్రాంతాల్లో వినియోగంలో ఉన్న మొబైళ్లను గుర్తించి స్వాధీనం చేసుకుని పూర్తి వివరాల పరిశీలన అనంతరం అసలు యజమానులకు అందజేశామని పేర్కొన్నారు. మొబైల్ ఫోన్ల రికవరీలో సీఈఐఆర్ టెక్నాలజీ ఎంతో ఉపయోగపడుతోందని ప్రజలు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మొబైల్ ఫోన్లను గుర్తించి బాధితులకు తిరిగి అందించడంలో కీలక పాత్ర పోషించిన వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ రాంచందర్ రావు, పోలీసు సిబ్బందిని ఏసీపీ వెంకటస్వామి ప్రత్యేకంగా అభినందించారు.

# అబాకస్ పోటీల్లో రాష్ట్ర స్థాయి విజేతలుగా బ్లూ బెల్స్ హైస్కూల్ విద్యార్థులు

కరీంనగర్ టౌన్ జూలై 14(ప్రజా జ్యోతి)

నగరంలోని హనుమాన్‌నగర్‌లో ఉన్న బ్లూ బెల్స్ హైస్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీల్లో విశేష ప్రతిభ కనబరిచి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. ఈ నెల 12న హైదరాబాద్‌లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి లెవల్--3 ఎస్ ఐ పి అబాకస్ పోటీల్లో మా పాఠశాలకు చెందిన 6వ తరగతి విద్యార్థిని కె. విహారి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించి అపూర్వ విజయాన్ని అందుకుంది. ఈ పోటీల్లో వేలాది మంది విద్యార్థులు పాల్గొనగా, వినూత్న అద్భుత ప్రతిభ కనబరిచి ఈ ఘనతను సాధించింది. అదే విధంగా, 8వ తరగతి విద్యార్థి కె. వినూత్న కూడా తెలంగాణ రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీల్లో తృతీయ స్థానం సాధించి పాఠశాల ప్రతిష్ఠను మరింత పెంచాడు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి జంగా సునీత మనోహర్ రెడ్డి విజేతలను ప్రత్యేకంగా అభినందించి, భవిష్యత్తులో కూడా ఇలాంటి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల విజయానికి కృషి చేసిన అబాకస్ శిక్షణలు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులను కూడా అభినందించారు. ఈ విజయంతో బ్లూ బెల్స్ హైస్కూల్ విద్యార్థులు విద్యతో పాటు మేధో వికాస కార్యక్రమాల్లోనూ ముందంజలో ఉన్నారని మరోసారి నిరూపించారని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు . అని తెలిపారు



# గోపాల్ రావు పేటలో టిఆర్ఎస్ జెండా పండుగ



రామడుగు, జూలై 14 (ప్రజా జ్యోతి) రామడుగు మండలం గోపాల్ రావు పేట గ్రామంలో తెలంగాణ రక్షణ సేన (టిఆర్ఎస్) పార్టీ సి పెళ్లి వెంకటేష్ ఆధ్వర్యంలో మంగళవారం జెండా పండుగను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ కూడలి వద్ద జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ కవితక్క నాయకత్వంలో ప్రజలకు ఉచిత విద్య,వైద్యం రైతే రాజు, నియామకాలు సామాజిక తెలంగాణ లక్ష్యంగా పంచ జన్య పథకాన్ని ఏర్పాటు చేశారని అన్నారు. గత రెండున్నర సంవత్సరాలుగా ప్రజల కోసం నిరంతరం పోరాటం చేసే నాయకురాలు కవితక్క అని కొనియాడారు. ఈనెల 20న సింగరేణి కార్మికుల కోసం కవితక్క తలపెట్టే నిరాహార దీక్షలో రక్షణ సమితి సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి నియోజకవర్గం ఇన్చార్జి, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల తిరుపతి, సీనియర్ నాయకులు గుండేటి తిరుపతి, పిట్టల సత్యం, గాలి పల్లి రత్నాకర చారి, బీసీ విభాగం అధ్యక్షులు రమేష్, ఆదివాసి విభాగం అధ్యక్షులు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యల పరిష్కారమే నిర్మాణాత్మక సమావేశ లక్ష్యం

– జీఎంలు సుంకర మధుసూదన్, కొలిపాక నాగేశ్వరరావు



రామగిరి, జూలై 14 (ప్రజాజ్యోతి):రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల్లో కార్మికుల సమస్యల పరిష్కారం, గనుల నిర్వహణ మెరుగుదల, మౌలిక సదుపాయాల అభివృద్ధి లక్ష్యంగా గుర్తింపు సంఘమైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ప్రతినిధులు బుధవారం జీఎం కార్యాలయంలో అధికారులతో నిర్మాణాత్మక సమావేశం నిర్వహించారు. రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావుతో కలిసి యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి ఎం. రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో యంత్రాలకు అవసరమైన విడిభాగాల సమీకరణ, గనుల్లో భద్రతా చర్యల బలోపేతం, రహదారులు, ఫెన్సింగ్, ఓపెన్ జిమ్‌లు, మరుగుదొడ్లు, పార్కుల్లో ఆట పరికరాల ఏర్పాటు, సెంటినరీ కాలనీ అభివృద్ధి, అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టులో భద్రతా సౌకర్యాల కల్పన తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఏరియా పరిధిలోని సమస్యలను ప్రాధాన్య క్రమంలో పరిష్కరించడంతో పాటు కార్పొరేట్ స్థాయిలో ఉన్న అంశాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు చేపడతామని జీఎంలు హామీ ఇచ్చారు. సమావేశంలో స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు జూపాక రామ్‌చందర్, డి. తిరుపతిరావు, విజయ రాఘవ, బి. క్రాంతికుమార్, ఏరియా ఎస్‌వోటూజీఎంలు రామ్మోహన్, బండి సత్యనారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్లు జె. రాజశేఖర్, ప్రవీణ్ వి. ఫ్యాటింగ్, సీహెచ్‌పీ డీజీఎం కాశీ విశ్వేశ్వరరావు, సివిల్ డీజీఎం బి. రాజేంద్ర కుమార్, పర్సనల్ విభాగాధిపతి బి. సుదర్శనం, ప్రాజెక్ట్ ఇంజనీర్లు జ్ఞానసంబందన్, ప్రకాష్, సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బీరుద్దీన్, డిప్యూటీ పీఎం వంశీధర్, ఐఈ ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 4వ ఆల్ ఇండియా ఓపెన్, జూనియర్ చెస్ చాంపియన్షిప్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ



కరీంనగర్ టౌన్, జూలై 14 (ప్రజాజ్యోతి ) కరీంనగర్: జీనియస్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 18, 19 తేదీల్లో కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న 4వ ఆల్ ఇండియా ఓపెన్, జూనియర్ చెస్ చాంపియన్షిప్-2026 పోటీల వాల్ పోస్టర్‌ను మంగళవారం జిల్లా యువజన క్రీడల అధికారి వి. శ్రీనివాస్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెస్ మేధో వికాసానికి దోహదపడే అత్యుత్తమ క్రీడ అని అన్నారు. జాతీయ స్థాయి పోటీల నిర్వహణ ద్వారా జిల్లాలోని యువ క్రీడాకారులకు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు మంచి అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. టోర్నమెంట్ డైరెక్టర్ కంకటి అనూప్ కుమార్ మాట్లాడుతూ రెండు రోజుల పాటు జరిగే ఈ జాతీయ స్థాయి చెస్ పోటీల్లో వివిధ ప్రాంతాల నుంచి క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. విజేతలకు రూ. 1.25 లక్షల నగదు బహుమతులతో పాటు ట్రోఫీలు, మెడల్స్, ప్రశంసాపత్రాలు అందజేయనున్నట్లు వెల్లడించారు. ఆసక్తి గల క్రీడాకారులు ముందస్తుగా పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భరోసా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు నాగరాజు, జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపకులు కంకటి కనకయ్య, టోర్నమెంట్ నిర్వాహకులు సృజన్, రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# తొలి తెలుగు ప్రజాకవి, మా కొద్దీతెల్లదొరతనంగేయరచయిత. గరిమెళ్ళ విక్కుర్తిలక్ష్మీనారాయణప్రధానోపాధ్యాయుడు



వేములవాడ,జులై,14:ప్రజాజ్యోతి.నాకొద్దీతెల్లదొరతనంఅనినినదించినప్రజాకవిగరిమెళ్ళ. సత్యనారాయణ133వజయంతిసందర్భంగాప్రాథమికపాఠశాన్యూ అర్బన్కాలనీవేములవాడలోగరిమెళ్ళచిత్రపటానికి వేసిఘననివాళులుఅర్పించడంజరిగింది. ఈసందర్భంగాప్రధానోపాధ్యా యుడు,విక్కుర్తి. లక్ష్మీనారాయణ మాట్లాడుతూస్వాతంత్ర్యోద్యమసవుల్లోగరిమెళ్ళసత్యనారాయణ ది విశిష్టమైనస్థానమని, గరిమెళ్ళగేయాలుజాతీయ వీరరసంతోతొణికిసలాడుతూపాఠకజనాన్నిఉర్రూతలూగించాయని,గరిమెళ్ళరాసినమాకొద్దీతెల్లదొరతనంపాటసత్యాగ్రహులకుగొప్పతెగువను,ఉత్తేజాన్నికలిగించిందని, అలాగే 'దండాలు దండాలుభారతమాత'అనేగేతంకూడాప్రజలనుఎంతోగానోజాగృతం చేసిస్వాతంత్ర్యఉద్యమంలోకిఉరికేతెగువనుకలుగజేసిందని,దేశభక్తి కవితలువ్రాసి జైలుశిక్ష అనుభవించిన వారిలో ప్రథముడుగరిమెళ్ళఅని,నిజాయితీకి,నిర్భీతికిగరిమెళ్ళమారుపేరుగా నిలిచాడని, మా కొద్దీ తెల్ల దొరతనం పాట ఆనాడుప్ర తితెలుగువాడినోటమార్మోగదని,ఆయనంతప్రసిద్ధినొందినజాతీయకవిఆరోజుల్లోమరొకరులేరని,తెలుగునాటజాతీయకవిత్వానికిఒరవడి పెట్టినకవిప్రముఖుడుగరిమెళ్ళ"అనిపేర్కొన్నారు. ఈకార్యక్రమ ంలోఉపాధ్యాయ లుదుర్శేటి లక్ష్మీనారాయణ,దాసరి. సుజాత,అంగన్వాడిఉపాధ్యాయురాలులిక్కిడి .మంజుల,పులి. శారదవిద్యార్థులుపాల్గొన్నారు.

# బ్యాంకుల భద్రతా ప్రమాణాలు కచ్చితంగా అమలు చేయాలి

– సీఐ పొన్నమనేని రంజిత్ రావు



సుల్తానాబాద్, జూలై 14: (ప్రజా జ్యోతి) బ్యాంకుల్లో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేసి ఖాతాదారుల నగదు, ఆస్తుల రక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సుల్తానాబాద్ సీఐ పి. రంజిత్‌రావు సూచించారు. మంగళవారం సుల్తానాబాద్ సర్కిల్ కార్యాలయంలో పట్టణ పరిధిలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకుల మేనేజర్లు, అధికారులతో భద్రతా చర్యలు, సైబర్ నేరాల నివారణపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ బ్యాంకుల్లో నాణ్యమైన సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా చూడాలని, అలారం వ్యవస్థలు, స్ట్రాంగ్‌రూమ్ భద్రత, అగ్నిమాపక పరికరాలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు సిబ్బంది ఎలా స్పందించాలనే అంశంపై ప్రత్యేక కార్యాచరణ ఉండాలని, నగదు రవాణా సమయంలో అన్ని భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. బ్యాంకుల పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు లేదా అసాధారణ సంఘటనలు గమనించిన వెంటనే సమీప పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు. అలాగే ఇటీవలి కాలంలో పెరుగుతున్న సైబర్ నేరాల నేపథ్యంలో బ్యాంకు సిబ్బంది మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని, ఖాతాదారులకు ఓటీపీలు, పాస్‌వర్డ్లు, బ్యాంకు వివరాలు ఇతరులతో పంచుకోవద్దని, మోసపూరిత ఫోన్ కాల్స్, లింకులు, సందేశాల పట్ల జాగ్రత్తగా ఉండేలా అవగాహన కల్పించాలని కోరారు. బ్యాంకుల్లో అమలులో ఉన్న భద్రతా ఏర్పాట్లపై మేనేజర్లతో చర్చించి, అవసరమైన చోట మరింత పటిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. పోలీసు--బ్యాంకుల సమన్వయంతో నేరాల నివారణ, ఖాతాదారుల భద్రత మరింత మెరుగుపడుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎస్ఐ చంద్రకుమార్, పోలీసు సిబ్బంది, సుల్తానాబాద్ పట్టణంలోని వివిధ బ్యాంకుల మేనేజర్లు, అధికారులు పాల్గొన్నారు.

# అమావాస్య సందర్భంగా 150 మంది అన్నార్తులకు భక్తులకు అన్నదానంతో పాటు స్వీట్లు పంపిణీ

## గొప్ప మనసుతో అన్నార్తుల అన్నదానానికి సహకారం అందిస్తున్న దాతలు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు



**వేములవాడ,జులై,14:ప్రజాజ్యోతి.** వేములవాడచారిట బుల్ట్రస్ట్ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1921 రోజు లుగానిర్వహిస్తున్నఅన్నదానకార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజున రాజన్న ఆలయం వద్ద 150 మంది భక్తులకు అన్నదానంతో పాటు స్వీట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా కుమారుని పుట్టినరోజు సందర్భంగా కట్ట రమేష్ విజయ దంపతులు మామిడిపల్లి వెంకటేశ్వర శర్మ పుట్టినరోజు సందర్భంగా వీధి కుమారుడు మామిడి పల్లి శరత్ చంద్ర అమావాస్య సందర్భం గా పేదలకు అన్నదానం చేయాలన్న సంకల్పంతో కరీంనగర్ వాస్తవ్యులు పాత రాధాకిషన్ పావని దంపతులు జగిత్యాల వాస్తవ్యులు రుద్రంగి విశ్వ నాథ శర్మ జ్ఞాపకార్థం వీరి కుమారుడు కోడలు రాఘవేంద్ర శర్మ సుచిత్ర దంపతులు చర్లపల్లి రాజయ్య జ్ఞాపకార్థం వీరి కుమారుడు కోడలు అశోక్ శర్మ శ్రీలత దంపతులు పబ్బ దీప సువచ్చ లాదేవి జ్ఞాపకార్థం వీరి భర్త కిరణ్ కు మార్ గుండి మూర్తి జ్ఞాపకార్థం వీరి సతీమణి అర్చన,పొంచెట్టి.మౌనిక జ యంతి సందర్భంగా వీరి కుటుంబ సభ్యులు కారంగుల సత్యంరావు జ్ఞాప కార్థం వీరి కుమారుడు మధుసూదన్ రావు అమ్మా నాన్నల జ్ఞాపకార్థం వీరి కుమారుడు నార్ల శ్యామ్ మిరియాల ఆనందం మల్లమ్మ దంపతులు మిర్యా ల పంమేశ్వరయ్య లక్ష్మి జ్ఞాపకార్థం మి ర్యాలమనోహర్ అన్నదానం చేశారు. మీ పుట్టినరోజు ,మీపెళ్ళిరోజు, సంద ర్భంగా సేవ కార్యక్రమాల కు పేదలకు అన్నార్తులకుఒక్కపూటఅన్నదానం చేయలనుకునే దాతలు ట్రస్టు సభ్యులను గాని ట్రస్ట్ నంబరు 92469 39388 కు సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. నేటి కార్యక్రమంలోట్రస్టుసభ్యులుమధు మహేష్ వొడ్యాల వేణు పొలాస రాజేం దర్ సగ్గు రాహుల్ పసుల శ్రీధర్ గొట్టం శ్రీనివాస్ దంపతులు,గోపాల్,తదితరు లుపాల్గొన్నారు

# ఆటోలో మర్చిపోయిన పర్సు, మొబైల్ ఫోన్

## - గంటల్లోనే రికవరీ చేసిన టూటౌన్ పోలీసులు



**కరీంనగర్ క్రైం, జూలై 14, (ప్రజాజ్యోతి):** ఆటోలో మర్చిపోయిన పర్సు, మొబైల్ ఫోన్‌ను సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో గుర్తించి బాధితుడికి తిరిగి అప్పగించి కరీంనగర్ టూటౌన్ పోలీసులు తమ పనితీరును చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే.. రాంనగర్‌కు చెందిన ముప్పిడి రాకేష్ మంగళవారం గీతాభవన్ వైపు ఆటోలో ప్రయాణిస్తున్న సమయంలో తన పర్సు, మొబైల్ ఫోన్‌ను ఆటోలో మర్చిపోయారు. అనంతరం తన వస్తువులు కనిపించకపోవడంతో వెంటనే కరీంనగర్ టూటౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. విషయాన్ని తెలుసుకున్న టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ సృజన్ రెడ్డి వెంటనే స్పందించి సిబ్బందిని అప్రమత్తం చేశారు. మొబైల్ ఫోన్ లొకేషన్ ఆధారంగా సాంకేతిక పద్ధతుల్లో ట్రేస్ చేయాలని ఆదేశించారు. పోలీసులు మొబైల్ లొకేషన్, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఫోన్‌ను గుర్తించడంతో పాటు పర్సును కూడా స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వాటిని సురక్షితంగా బాధితుడు ముప్పిడి రాకేష్‌కు అందజేశారు. తన విలువైన వస్తువులు తిరిగి లభించడంతో రాకేష్ ఆనందం వ్యక్తం చేస్తూ, వేగంగా స్పందించి తన మొబైల్, పర్సును గుర్తించి అప్పగించిన ×× టౌన్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ సృజన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి వస్తువులు పోయినా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానంతో పోయిన వస్తువులను గుర్తించేందుకు పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కేసులో చురుకుగా వ్యవహరించి వస్తువుల ట్రేసింగ్‌లో కీలక పాత్ర పోషించిన ఎస్ఐ శ్రీనాథ్, సీడీఆర్ ప్రదీప్, కానిస్టేబుల్ సాయికిరణ్‌లను ఇన్‌స్పెక్టర్ సృజన్ రెడ్డి అభినందించారు. పోయిన వస్తువులు తిరిగి అందించడంలో టౌన్ పోలీసుల చొరవకు బాధితుడి అభినందనలు వెల్లువెత్తాయి.

# గుర్తు తెలియని మహిళకు రక్షణ కల్పించి ఆశ్రమంలో చేర్పింపు



**పెద్దపల్లి ప్రతినిధి జూలై 14 ప్రజా జ్యోతి;** జిల్లాలోని పెద్దపల్లి గ్రామ శివారులో ఇద్దరు మహిళలు మానసిక స్థితి సరిగా లేక సంచరిస్తూ, దారిన వెళ్లే వారిని భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్నట్లు సమాచారం అందింది. ఈ సమాచారాన్ని అందుకున్న జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆదేశాల మేరకు ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి స్వర్ణలత వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని, మహిళను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అవసరమైన వైద్య పరీక్షలు, చికిత్స అందేలా చర్యలు చేపట్టారు. వైద్యుల సూచనల మేరకు, ఆమె భద్రత, సంరక్షణ , సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని నల్గొండ జిల్లా, చౌటుప్పల్లోని అమ్మానాన్న ఆశ్రమంలో సురక్షితంగా చేర్పించడం జరిగింది. నిరాశ్రయులు, అనాథలు, వృద్ధులు, దివ్యాంగులు లేదా మానసిక ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ఆపదలో ఉన్న వ్యక్తులు ఎవరైనా కనిపించినట్లయితే, వెంటనే జిల్లా సంక్షేమ శాఖకు సమాచారం అందించి వారికి అవసరమైన సేవలు అందించేందుకు సహకరించాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారులు ప్రజలను కోరారు.

# సింగరేణి ప్రభావిత నిబంధనల సడలింపుకై తహసీల్దార్‌కు వినతి



**రామగిరి, జూలై 14 (ప్రజాజ్యోతి) :** రామగిరి మండలంలోని ఆదివారంపేట శివారు బోరుబావుల కోసం విద్యుత్ మీటర్లు పొందే అవకాశాన్ని కల్పించేందుకు సింగరేణి ప్రభావిత గ్రామ నిబంధనలను తొలగించాలని కోరుతూ మంథని--ముత్తారం మాజీ జెడ్పీటీసీ మైదం భారతి వరప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారంపేట రైతులు మంగళవారం రామగిరి మండల తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. గతంలో రాజాపూర్ గ్రామం ఆదివారంపేట గ్రామపంచాయతీ పరిధిలో ఉండగా, ప్రస్తుతం సింగరేణి అవసరాల దృష్ట్యా మొత్తం ఆదివారంపేటను ప్రభావిత గ్రామంగా పరిగణించడం వల్ల రైతులు బోరుబావులకు డీడీలు తీసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా డీ-83 కాలువ అవతల ఉన్న ఎస్సీ భూములు సింగరేణి ప్రభావానికి గురికావని పేర్కొంటూ, ఆ ప్రాంతానికి ఈ నిబంధనలను సడలించి రైతులకు విద్యుత్ మీటర్ల అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కన్నూరి అంకుష్, కన్నూరి దుర్గయ్య, కన్నూరి శంకరయ్య, కన్నూరి రాజయ్య, కన్నూరి ఓదెలు, ఇల్లెందుల సదయ్య తదితరులు పాల్గొన్నారు.

# పది రోజుల్లోగా పెండింగ్ పనులు పూర్తి చేయండి

## - జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా



**చొప్పదండి, జూలై14 (ప్రజాజ్యోతి):** చొప్పదండి ఏరియా(వంద పడకల) ఆసుపత్రిలో పెండింగ్ పనులను పది రోజుల్లోగా పూర్తి చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం చొప్పదండి లోని ఏరియా ఆసుపత్రిని కలెక్టర్ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్, డీజీహెచ్ఎస్ కృష్ణ ప్రసాద్, టీజీఎంఐడీసీ అధికారులకు పలు సూచనలు చేశారు. పరిసరాలు తిరుగుతూ పెండింగ్ లో ఉన్న విద్యుత్, ఎలక్ట్రిక్ తదితర పనులను పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. రుక్మాపూర్ లో నిర్మించే ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించారు. పనులను చిన్న చిన్న భాగాలుగా విభజించి పూర్తి చేయాలని సూచించారు. నిర్మాణ పరిసరాలను కలియ తిరుగుతూ సంబంధిత శాఖ అధికారులు, కాంట్రాక్ట్ కంపెనీ ప్రతినిధులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో తాహసిల్దార్ నవీన్ కుమార్, ఎంపీడీవో వేణుగోపాకుమార్ ఈఈ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని మృతుడి కేసులో వీడిన చిక్కుముడి

**ఒడిశాకు చెందిన కూలీగా నిర్ధారణ**





కరీంనగర్ క్రైం, జూలై 14, (ప్రజాజ్యోతి): ఇరుకుల్ల గ్రామ శివారులోని మామిడి తోటలో ఈ జూన్ 16న ఉరివేసుకుని మృతి చెందిన గుర్తుతెలియని వ్యక్తిని కరీంనగర్ రూరల్ పోలీసులు గుర్తించారు. మృతుడి ఫొటో, వివరాలను మీడియా ద్వారా ప్రచారం చేయడంతో ఒడిశా రాష్ట్రం బర్గఢ్ జిల్లా పైకిమాల్ తహసీల్ జార్జిగడ్ గ్రామానికి చెందిన టికేమాన్ బొర్హా (51)గా కుటుంబ సభ్యులు గుర్తించారు .భార్య లలిత బొర్హా కుమారుడు పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఆధారాలు సమర్పించి మృతుడు తమ కుటుంబ సభ్యుడేనని ధృవీకరించారు. కొద్ది నెలల క్రితం ఇటుక బట్టీలో కూలీ పనికి కరీంనగర్ వచ్చినట్లు, మరణానికి నాలుగు రోజుల ముందు ఇంటికి వస్తానని ఫోన్‌లో చెప్పిన తర్వాత ఫోన్ స్విచ్ ఆఫ్ అయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబ సభ్యుల వాంగ్మూలాలను నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. మృతుడిని గుర్తించడంలో సహకరించిన మీడియా ప్రతినిధులకు కరీంనగర్ రూరల్ సిఐ నిరంజన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## వీణవంక పోలీసులకు ప్రతిభా పురస్కారాలు

**– ఉత్తమ సేవలకు ఎస్సై ఆవుల తిరుపతి, సిబ్బందిని సత్కరించిన సీపీ గౌస్ ఆలం**






వీణవంక, జూలై 14 ( ప్రజాజ్యోతి )కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో 2026 తొలి అర్ధవార్షిక (ఫస్ట్ హెల్ఫ్ ఇయర్ ) సమీక్ష సమావేశంలో భాగంగా హుజురాబాద్ సబ్‌డివిజన్ పరిధిలో అత్యుత్తమ పనితీరు కనబరిచిన వీణవంక పోలీస్ స్టేషన్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, ఐపీఎస్ ఘనంగా సత్కరించారు. వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి, హెడ్ కానిస్టేబుల్ ఎన్. మోహన్, పోలీస్ కానిస్టేబుళ్లు కె. శ్రీధర్, డి. అవినాష్, ఎన్. కోమల్ రెడ్డిలకు ప్రశంసాపత్రాలతో పాటు ప్రత్యేక అవార్డులను అందజేసి వారి సేవలను కొనియాడారు. విధి నిర్వహణలో క్రమశిక్షణ, నేరాల నియంత్రణ, ప్రజలకు మెరుగైన పోలీసింగ్ సేవలు అందిం చడంలో వీణవంక పోలీస్ స్టేషన్ సిబ్బంది చూపిన నిబద్ధతను సీపీ ప్రశంసించారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా అవార్డులు అందుకున్న ఎస్సై ఆవుల తిరుపతి మాట్లాడుతూ, ఈ గుర్తింపు తమ స్టేషన్‌లోని ప్రతి పోలీసు సిబ్బంది సమష్టి కృషికి దక్కిన గౌరవమని పేర్కొన్నారు. ప్రజల సహకారంతో శాంతిభద్రతల పరిరక్షణకు మరింత అంకితభావంతో పనిచేస్తామని తెలిపారు.

# గంగాధర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలు పెరిగేలా ఊరూరా అవగాహన కల్పించండి.

- జూనియర్ కళాశాల భవనంలో అవసరమైన మరమ్మతులు చేయించండి.
- విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశం.
- కలెక్టర్ చిత్రా మిశ్రా



గంగాధర జూలై 14: (ప్రజా జ్యోతి) నూతనంగా గంగాధరలో ఏర్పాటైన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలు పెరిగేలా సమీప గ్రామాల్లో డప్పు చాటింపు ద్వారా అవగాహన కల్పించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా.. అధికారులను ఆదేశించారు. గంగాధరలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను కలెక్టర్ మంగళవారం సందర్శించారు. గంగాధరకు ప్రభుత్వ నూతన డిగ్రీ కళాశాల మంజూరవగా ఈ విద్యా సంవత్సరం నుంచే ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనంలోనే డిగ్రీ విద్యార్థులకు తరగతులు బోధించనున్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ జూనియర్ కళాశాలను సందర్శించి.. భవనంలో అవసరమైన ఏర్పాట్లు వారం రోజుల్లోగా చేయాలని సూచించారు. మరమ్మతులు చేయించి డిగ్రీ విద్యార్థులకు అవసరమైన కంప్యూటర్ ల్యాబ్ తదితర సౌకర్యాలను సమకూర్చాలని ఆదేశించారు. ప్రజా ప్రతినిధులు, అధికారుల సహకారంతో డిగ్రీ కళాశాలలో ప్రవేశాలు పెరిగేలా చూడాలని అధ్యాపకులకు సూచించారు. డ్రాపౌట్స్ ఉండకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. నాణ్యమైన విద్యకు అత్యంత ప్రాధాన్యత నిచ్చి బోధన చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా భవనంలో కలియ తిరుగుతూ గదులు పరిశీలించారు. భవనానికి ప్రహరీ, అవసరమైన సౌకర్యాలతో నివేదిక రూపొందించాలని ఆదేశించారు. సందర్భంగా పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

**కళాశాల స్థలం పరిశీలన**

గంగాధర లోని మధురానగర్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోసం కేటాయించిన స్థలాన్ని కలెక్టర్ చిత్రా మిశ్రా.. అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అంజటి రజిత, ఎంపీడీవో డి. రాము, ఎస్ ఆర్ ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణాన్ని వేగంగా పెంచాలి

: జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

..తగ్గుతున్న భూగర్భ జలాల దృష్ట్యా రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు చైతన్యపరచాలి

...ఆయిల్ పామ్ సాగు, పంటల ప్రణాళికపై

**అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**




పెద్దపల్లి, ప్రతినిధి జూలై-14 ప్రజా జ్యోతి; జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణాన్ని వేగంగా పెంచడంతో పాటు నీటి లభ్యతకు అనుగుణంగా రైతులను ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు మళ్లించేలా విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఆయిల్ పామ్ సాగు విస్తరణ, పంటల ప్రణాళికపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, గత మూడు సంవత్సరాలుగా జిల్లాలో సాగు చేసిన ఆయిల్ పామ్ తోటలు ప్రస్తుతం దిగుబడులు ఇవ్వడం ప్రారంభించాయని, రైతులకు సకాలంలో చెల్లింపులు జరుగుతుండటంతో ఇతర రైతుల్లో కూడా ఈ పంటపై ఆసక్తి పెరుగుతోందన్నారు. గత 45 రోజుల్లోనే సుమారు 300 ఎకరాల్లో ఆయిల్ పామ్ నాట్లు పూర్తయ్యాయని, రైతుల ఆసక్తి మరింత పెరిగిన నేపథ్యంలో చిన్నపాటి ప్రోత్సాహం కల్పిస్తే జిల్లాకు నిర్దేశించిన 1,100 ఎకరాల లక్ష్యాన్ని సులభంగా చేరుకోవచ్చని తెలిపారు. ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) వచ్చే 20 రోజుల్లో కనీసం 15 ఎకరాలను ఆయిల్ పామ్ సాగుకు మార్చేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రతి క్లస్టర్‌లో ఈ నెలా ఖరులోగా కనీసం 15 ఎకరాల్లో ఆయిల్ పామ్ నాట్లు పూర్తి చేయాలని సూచించారు. ఒకే ప్రాంతంలో 30 నుంచి 40 ఎకరాలు లేదా అంతకంటే ఎక్కువ విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు జరిగితే అవసరమైన బోర్‌వెల్లు, ప్రత్యేక విద్యుత్ లైన్లు తదితర మౌలిక సదుపాయాల కల్పనకు జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. పెద్ద ఎత్తున సాగు జరిగే ప్రాంతాల్లో విద్యుత్ సంబంధిత సమస్య లు ఎదురైతే వెంటనే పరిష్కరించే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రస్తుతం సూపర్ ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని, గత ఏడాదితో పోలిస్తే భూగర్భ జలాలు సుమారు ఒకటిన్నర మీటరు మేర తగ్గడం ఆందోళన కలిగించే అంశమన్నారు. మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లోని ప్రధాన జలా శయాలు, చెక్‌డ్యామ్‌లు నిండితేనే దిగువ ప్రాంతాలకు నీటి లభ్యత ఉంటుందని, ప్రస్తుతం పరిస్థితులు అత్యంత క్లిష్టంగా ఉన్నాయని తెలిపారు. జిల్లాలోని 90 శాతం చెరువుల్లో 50 శాతం కన్నా తక్కువ నీటి నిల్వలు మాత్రమే ఉన్నాయని, రైతులు నీటి వినియోగం తక్కువగా ఉండే పంటలు సాగు చేసేలా నిరంతరం చైతన్యం కల్పించాలని ఆదేశించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు, విత్తన విక్రేతలు, ఆదర్శ రైతులు గ్రామస్థాయిలో రైతులకు వాస్తవ పరిస్థితులను వివరించాలని సూచించారు. ప్రభుత్వం సూచించిన ఏడు రకాల పంటలకే కొనుగోలు సదుపాయం ఉంటుందని, ఇతర పంటలకు బోనస్ వర్తించదనే విషయాన్ని ప్రతి రైతుకు స్పష్టంగా తెలియజేయా లని ఆదేశిం చారు. రైతు బీమా క్లెయిమ్‌లు ఎట్టి పరిస్థితుల్లోనూ పెండింగ్‌లో ఉండకూడదని, అర్హులైన కుటుంబాలకు సకాలంలో ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. 20 రోజు లకు మించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. జనగామ జిల్లాలో ప్రతి క్లస్టర్‌లో మహిళా శక్తి కేంద్రాల ద్వారా విత్తనాలు, ఎరువుల విక్రయ కేంద్రాలు విజయవంతంగా నిర్వహిస్తున్నారని, అదే తరహాలో జిల్లాలో కూడా ప్రతి క్లస్టర్‌కు ఒక మహిళా శక్తి కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ రూపొందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో తిరుమల ఆయిల్ కంపెనీ సీఈవో కళ్యాణ్, నీటిపారుదల శాఖ ఈఈ శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ ఉద్యానవన శాఖ అధికారి శ్యాం ప్రసాద్, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, సంబంధిత శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేత

## – సీతారామ సేవా సదన్ అధ్యక్షులు హరిబాబు



**మంథని, జూలై 14 (ప్రజాజ్యోతి):** మంథని పట్టణంలోని సీతారామ సేవా సదన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ ప్రతిభ కనబరిచిన పేద విద్యార్థులకు మంగళవారం ఉపకార వేతనాలు, నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పాటుగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా సీతారామ సేవా సదన్ అధ్యక్షుడు కర్నే హరిబాబు, సీనియర్ న్యాయవాది రఘోత్తం రెడ్డి, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు గంగాధర్ మాట్లాడుతూ సమాజ సేవే లక్ష్యంగా సీతారామ సేవా సదన్ విద్య, వైద్యం, సామాజిక సేవ రంగాల్లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రస్తుతం నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక వసతులు అందుబాటులో ఉన్నప్పటికీ, వాటిపై కొంతమంది తల్లిదండ్రులు ఇప్పటికీ అపోహలతో చిన్నచూపు చూస్తుండటం బాధాకరమన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ విద్యా ప్రమాణాలను పెంచేందుకు అనేక చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని, సందేహాలను నివృత్తి చేసుకుంటూ నేర్చుకునే అలవాటు పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థులు చురుకుగా పాల్గొన్నప్పుడే ఉపాధ్యాయులు కూడా మరింత సమర్థవంతంగా బోధించేందుకు అవకాశం కలుగుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి నేడు అనేక మంది ఉన్నత పదవుల్లో సేవలందిస్తున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో మరింత విశ్వాసం పెరగాలంటే ప్రభుత్వ ఉపాధ్యాయులు తమ పిల్లలను కూడా ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని సూచించారు. ప్రభుత్వ జీతాలు పొందుతూ తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలల్లో చదివించడం సమాజానికి సరైన సందేశం కాదని అభిప్రాయపడ్డారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని, సమాజానికి ఉపయోగపడే బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో కూడా ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు అవసరమైన సహాయ సహకారాలను అందిస్తూ ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని సీతారామ సేవా సదన్ ప్రతినిధులు తెలిపారు. తమ పిల్లలను ప్రోత్సహించడానికి ఉపకార వేతనాలు పంపిణీతో విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వెలిబుచ్చారు. ఈ క్రమంలో గుంజపడుగు గ్రామానికి చెందిన ఎండీ. రయాన్ కు ఉపకార వేతనం అందజేయడంతో విద్యార్థి తండ్రి ఎండీ. జాఫర్ సేవా సదన్ కు, నిర్వాహకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కొల్లారపు శ్రీనివాస్, శ్రీరాంభట్ల అంబరీష్, అష్టదని గంగాధర్, లోకే మనోహర్, దుద్దిళ్ళ గణపతి, సేవా సదన్ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కాలువలు ఇలా నీరు పారేది ఎలా!

## – మూలవాగు కాలువల్లో పిచ్చిమొక్కలు

## – ఉపాధి హామీ పనుల్లో తొలగించాలని రైతుల ఆందోళన



కొనరావుపేట, జూలై .14(ప్రజాజ్యోతి) కొనరావుపేట మండలం నిమ్మపల్లి, గ్రామంలోని మూలవాగు కాలువల్లో పిచ్చిమొక్కలు, గడ్డి విపరీతంగా పెరిగిపోవడంతో నీటి ప్రవాహానికి అంతరాయం ఏర్పడుతోందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు ఆలస్యమైన నేపథ్యంలో కాలువలను వెంటనే శుభ్రం చేసి ఉపాధి హామీ పనుల్లో చేర్చాలని డిమాండ్ చేస్తున్నారు.

**నీరు రావడం లేదు**

ఈ ఏడాది ఎల్నినో ప్రభావంతో వర్షాలు లేకపోవడంతో చెరువులు, బావులు అడుగంటాయి. ప్రభుత్వం నీళ్లు వదిలినా కాలువల్లో పెరిగిన పిచ్చిమొక్కల వల్ల పొలాలకు నీరు అందడం లేదు. దీంతో ఇప్పటికే వేసిన వరి నారులు, పత్తి మొక్కలు ఎండిపోయే ప్రమాదం ఉంది. కాలువలు పూడుకుపోయి పూర్తిగా మూసుకుపోయాయి. ట్రాక్టర్ పెట్టి తీయాలంటే ఖర్చు ఎక్కువ. ప్రభుత్వమే ఉపాధి హామీ ద్వారా కూలీలతో శుభ్రం చేయించాలి" రైతులు కోరుతున్నారు

**ఉపాధి హామీలో చేర్చాలని వినతి**

కాలువల పూడిక తీత, పిచ్చిమొక్కల తొలగింపు పనులను వెంటనే ఉపాధి హామీ పథకంలో చేర్చి గ్రామంలోని నిరుపేద కూలీలకు పని కల్పించాలని రైతులు, కూలీలు సంయుక్తంగా కోరుతున్నారు. దీనివల్ల రెండు పనులు అవుతాయని వారు అంటున్నారు. విషయం తెలుసుకున్న మండల అధికారులు త్వరలో సర్వే చేసి ఎస్టిమేట్ తయారు చేస్తామని హామీ ఇచ్చారు. వర్షాలు వచ్చేలోపు కాలువలను సిద్ధం చేయకపోతే రాబోయే సీజన్‌కు కూడా నష్టం వాటిల్లుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు

**ఉపాధి హామీలో కాలువలు పుడక తీయాలి.**

**మూలవాగు మాజీ చైర్మన్ ప్రతాపరెడ్డి**

ఉపాధి హామీ పనుల తో కాలువలు శుభ్రం చేయాలని గతంలో అధికారులకు ఎన్ని మార్లు చెప్పిన పట్టించుకోవడంలేదని వర్షాలు లేక రైతులు కొద్దిపాటి నీళ్లతో సేద్యం చేద్దామని చేస్తున్నారని వెంటనే కాలువలు మరమ్మత్తు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు



# ప్లాస్టిక్ వినియోగంపై కఠిన చర్యలు

## – మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి



**జమ్మికుంట,జూలై14 (ప్రజాజ్యోతి):** జమ్మికుంట పట్టణంలో సింగిల్–యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు మున్సిపల్ అధికారులు చర్యలు ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా మంగళ ారం వారసంతతో పాటు ప్రధాన వాణిజ్య ప్రాంతాల్లోని దుకాణాలను మున్సిపల్ కమిషనర్ శ్రీ గుట్టల మల్లికార్జున స్వామి ఆదేశాల మేరకు తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీల్లో సానిటరీ ఇన్‌స్పెక్టర్ ఇల్లందుల రమేష్ వ్యాపారులకు ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు, ఇతర నిషేధిత ప్లాస్టిక్ వస్తువులు ఉపయోగించవద్దని సూచించారు. వారం రోజుల గడువు అనంతరం కూడా ప్లాస్టిక్ వినియోగం కొనసాగిస్తే సంబంధిత దుకాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకొని జరిమానాలు విధిని ్తామని హెచ్చరించారు. ప్రధాన రహదారిలోని వ్యాపార, వాణిజ్య సంస్థలన్నింటికీ ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించి, పర్యావరణ ిత ప్రత్యామ్నాయాలను ఉపయోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్‌స్పెక్టర్ ఇల్లందుల రమేష్, జవాన్ కిరణ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా నియామకం.. బర్ల సూరికి ఘన సన్మానం



**మెట్‌పల్లి, జూలై 14, ప్రజా జ్యోతి:** జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీగా మెట్‌పల్లి పట్టణానికి చెందిన బర్ల సూరిని రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వం నియమించిన సందర్భంగా శనివారం మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి బర్ల సూరి చేసిన సేవలను గుర్తించి రాష్ట్ర నాయకత్వం ఈ బాధ్యతలు అప్పగించడం అభినందనీయమన్నారు. ఆయన కొత్త బాధ్యతల్లో విజయవంతంగా పనిచేసి పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు ఎండి రియాజ్, పలువురు వార్డు కౌన్సిలర్లు, పార్టీ నాయకులు బర్ల సూరికి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో ప్రభావం.. రైతులు అప్రమత్తంగా ఉండాలి:

**– స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ హరిణి**



**మేడిపల్లి,జూలై14 ప్రజా జ్యోతి** పలువురు వాతావరణ నిపుణులు ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షపాతం తగ్గే అవకాశం ఉందని సూచిస్తున్న నేపథ్యంలో రైతులు పంటల ఎంపికలో అప్రమత్తంగా ఉండాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ హరిణి సూచించారు. మంగళవారం మేడిపల్లి రైతు వేదికలో నిర్వహించిన 'రైతు నేస్తం' కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. వ్యవసాయ శాఖ మంత్రి, ఉన్నతాధికారుల సూచనల మేరకు రైతులు తక్కువ నీటితో సాగు చేయగల కందులు, పెసర్లు, అనుములు వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేస్తే తక్కువ నీటితోనే మంచి దిగుబడులు సాధించి లాభాలు పొందవచ్చని తెలిపారు.వాతా వరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని శాస్త్రీయ పద్ధతుల్లో వ్యవసాయం చేపట్టాలని, వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు పాటించాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు షాహిద్ అలీ, శ్రీనివాస్, వ్యవసాయ విస్తరణ అధికారులు ఏఈఓ లు గంగా లక్ష్మి, సృజన, రైతులు సర్సారెడ్డి, సత్యనారాయణ రెడ్డి, తిరుపతి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## 16వ ఆర్థిక సంఘం మార్గదర్శకాలపై అవగాహన



**కథలాపూర్, జూలై 14(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో అన్ని గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులతో కలిసి గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక, మండల అభివృద్ధి ప్రణాళిక రూపకల్పనపై మంగళ వారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ శంకర్ పంచాయతీ అడ్వాన్స్‌మెంట్ ఇండెక్స్, 16వ ఆర్థిక సంఘం మార్గదర్శకాలపై అవగాహన కల్పించారు. గ్రామ పంచాయతీల అభివృద్ధిలో ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారులు తదితర అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని సమావేశంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచులు, కార్యదర్శులు, మండల పరిషత్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కోరుట్ల రాజకీయాల్లో కీలక మలుపు..!

- జూలై 19న తెలంగాణ రక్షణ సేనలో చేరనున్న డాక్టర్ రఘు
- కవితమ్మ పంచజన్యం సంకల్పమే ఆకర్షించింది..
- ప్రజాసేవ కోసం కొత్త రాజకీయ ప్రయాణం ప్రారంభిస్తున్నా డాక్టర్ రఘు



**కోరుట్ల, జూలై 14 ప్రజాజ్యోతి** కోరుట్ల రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటుచేసుకోనుంది. ప్రముఖ వైద్యుడు, సామాజిక సేవకుడు డాక్టర్ రఘు ఈ నెల 19వ తేదీన తెలంగాణ రక్షణ సేనలో అధికారికంగా చేరనున్నట్లు ప్రకటించారు. మంగళవారం కోరుట్లలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు.కోరుట్లలోని కావేరి గార్డెన్స్‌లో నిర్వహించే భారీ సభలో కవితమ్మ సమక్షంలో తెలంగాణ రక్షణ సేన కండువా కప్పుకుని పార్టీలో చేరనున్నట్లు తెలిపారు. కవితమ్మ ప్రకటించిన "పంచజన్యం" సంకల్పం, ప్రజా సంక్షేమ లక్ష్యాలు తనను ఎంతగానో ఆకర్షించాయని, వాటి సాధన కోసం ఈ నిర్ణయం తీసుకున్నానని చెప్పారు.డాక్టర్ రఘు మాట్లాడుతూ.. ఉచిత విద్య, ఉచిత వైద్యం, యువతకు ఉపాధి అవకాశాలు, వ్యవసాయాభివృద్ధి, మహిళా సాధికారత వంటి అంశాలు నేటి సమాజానికి అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఈ లక్ష్యాలను కార్యరూపంలోకి తీసుకురావడానికి తెలంగాణ రక్షణ సేన సరైన వేదికగా భావిస్తున్నానని తెలిపారు. ప్రాంతీయ పార్టీల్లో పనిచేసే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు, ప్రాధాన్యం లభిస్తుందని తాను విశ్వసిస్తున్నానన్నారు.తన సేవా ప్రస్థానాన్ని గుర్తు చేస్తూ.. 2001లో మెట్‌పల్లిలో వైద్య వృత్తిని ప్రారంభించి నిరుపేదలకు ఉచిత వైద్య సేవలు అందించానని, అనంతరం 2002లో నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్‌ను స్థాపించి విద్య, వైద్యం, సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. తెలంగాణ రక్షణ సేన ప్రకటించిన విద్య, వైద్యం, సామాజిక సేవల లక్ష్యాలు తమ ట్రస్ట్ ఆశయాలకు ఎంతో దగ్గరగా ఉండటంతో ఆ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నానని వివరించారు.రాజకీయ ప్రయాణంలో భాగంగా గతంలో భారతీయ జనతా పార్టీలో పనిచేసిన సమయంలో కార్యకర్తలందరి సహకారంతో అసెంబ్లీ ఎన్నికల్లో గణనీయమైన ఫలితాలు సాధించామని, గత ఎన్నికల్లో సుమారు 60 వేల ఓట్లు సాధించిన విషయాన్ని గుర్తు చేశారు. పార్టీ కోసం ఎంతో కష్టపడి పనిచేసినప్పటికీ, కొన్ని అనివార్య కారణాల వల్ల బీజేపీని వీడాల్సి వచ్చిందన్నారు. అయినప్పటికీ రాజకీయాలకు అతీతంగా ప్రజలకు, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు.జూలై 19న జరిగే సభను విజయవంతం చేయాలని, తన కొత్త రాజకీయ ప్రయాణానికి ప్రజలు, అభిమానులు, కార్యకర్తలు ఆశీర్వదించి మద్దతు ఇవ్వాలని డాక్టర్ రఘు కోరారు.ఈ సమావేశంలో సుకేందర్ గౌడ్, రెండ్ల రాజన్న, నల్ల వెంకటేష్, అల్లగట్ట సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ



**మెట్ పల్లి, జూలై 14, ప్రజాజ్యోతి:** వేంపేట్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నోట్‌బుక్స్, పెన్సిల్స్‌తో పాటు ఇతర విద్యాసామగ్రిని పంపిణీ చేశారు. విద్యార్థులకు విద్య ప్రోత్సాహం కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వేంపేట్ గ్రామ సర్పంచ్ గోరుమంతుల ప్రవీణ్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి, ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు సురిగి శ్రీనివాస్ పాల్గొని విద్యార్థులకు విద్యాసామగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ గోరుమంతుల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, సమాజ సేవే లక్ష్యంగా ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ నిరుపేద విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ చేయడంతో పాటు పేద మహిళలు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు, పెదింటి ఆడపడుచుల వివాహాలకు సాయం చేస్తూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు.గ్రామ అభివృద్ధికి, సామాజిక సేవకు ట్రస్ట్ చేస్తున్న కృషిని గ్రామస్తులు ప్రశంసిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, ట్రస్ట్ సభ్యులు, విద్యార్థులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# దమ్మన్నపేటలో ప్రత్యేక పశువైద్య శిబిరం

**– 63 పశువులకు లంపీ వ్యాధి నివారణ టీకాలు**

**– పశుగ్రాసాల పెంపకంపై అవగాహన**

**మేడిపల్లి జూలై 14 ప్రజా జ్యోతి** మేడిపల్లి మండలం దమ్మన్నపేట గ్రామంలో సోమవారం నిర్వహించిన ప్రత్యేక పశువైద్య శిబిరంలో 63 గోజాతి పశువులకు లంపీ స్కిన్ డిసీజ్ (ముద్ద చర్మ వ్యాధి) నివారణ టీకాలు వేశారు. అలాగే పశువులకు గర్భ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా మేడిపల్లి వెటర్నరీ వైద్యాధికారి డాక్టర్ బద్దం రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, "పాడికి ఆధారం పశుగ్రాసాల పెంపకమే" అని రైతులకు వివరించారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున ముందస్తుగా పశుగ్రాసాల సాగుపై దృష్టి పెట్టాలని సూచించారు. అలాగే సంవత్సరానికి ప్రతి పశువు ఒక ఈత ఈనితేనే పాడి రైతుకు ఆర్థికంగా లాభం చేకూరుతుందని అవగాహన కల్పించారు.గ్రామ సర్పంచ్ తొగరి రాజమణి--లక్ష్మీపతి మాట్లాడుతూ, గ్రామాలకే వచ్చి పశువైద్య సేవలు అందిస్తున్న ఇటువంటి ప్రత్యేక శిబిరాలను



రైతులు సద్వినియోగం చేసుకొని తమ పశువులకు టీకాలు, గర్భ నిర్ధారణ పరీక్షలు, చికిత్సలు చేయించుకోవాలని కోరారు. రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు.

# ఎరువుల ఉచిత రవాణా రద్దు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి: జిల్లా సహకార సంఘాల ఫోరమ్



**జగిత్యాల రూరల్, జూలై 14 (ప్రజజ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు (పీఏసీఎస్) ఎరువుల ఉచిత రవాణా సదుపాయాన్ని రద్దు చేసిన ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని జగిత్యాల జిల్లా సహకార సంఘాల అధ్యక్షుల ఫోరమ్ డిమాండ్ చేసింది. మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఫోరమ్ నాయకులు మాట్లాడుతూ, ఇప్పటికే మార్క్‌ఫెడ్ ద్వారా అందిస్తున్న ఉచిత రవాణా సదుపాయాన్ని నిలిపివేయడం వల్ల సహకార సంఘాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. ఇప్పుడు పీఏసీఎస్‌లకు కూడా ఉచిత రవాణా రద్దు చేయడం రైతులపై అదనపు భారం మోపే చర్యగా మారుతుందని పేర్కొన్నారు. ఈ నిర్ణయం కారణంగా సహకార సంఘాలు సొంతంగా రవాణా ఏర్పాట్లు చేసుకోవాల్సి వస్తుందని, అదనపు వ్యయాల కారణంగా ఎరువుల ఇండెంట్లు తగ్గే అవకాశం ఉందన్నారు. ఫలితంగా గ్రామీణ ప్రాంతాల్లో ఎరువుల కొరత ఏర్పడి, రైతులు ప్రైవేటు డీలర్లపై ఆధారపడాల్సిన పరిస్థితి తలెత్తుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రైవేటు వ్యాపారులు ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుని నిర్ణీత ధరల కంటే ఎక్కువ ధరలకు ఎరువులను విక్రయించే ప్రమాదం ఉందని ఫోరమ్ నాయకులు హెచ్చరించారు. ఇప్పటికే యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్న సమయంలో ఈ నిర్ణయం ఎరువుల లభ్యతను మరింత క్లిష్టతరం చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం ఎరువుల పంపిణీ వ్యవస్థను తన నియంత్రణలో కొనసాగించాలని, రైతులకు భారం కలిగించే విధానాలను పునఃపరిశీలించాలని కోరారు. గతంలో మాదిరిగానే మార్క్‌ఫెడ్ ద్వారా పీఏసీఎస్, డీసీఎంఎస్ కేంద్రాలకు ఉచితంగా ఎరువులు సరఫరా చేసే విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా సహకార సంఘాల అధ్యక్షుల ఫోరమ్ అధ్యక్షుడు డా. రాజా సుమన్ రావు, జగిత్యాల సహకార సంఘం అధ్యక్షుడు పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి, పోతారం సంఘం అధ్యక్షుడు సాగర్ రావు, చందోలి సంఘం ప్రతినిధి వెంకట మాధవ రావు, నూకపెల్లి సంఘం అధ్యక్షుడు మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ నినో ముప్పు: ఆరుతడి పంటల వైపు రైతులు మొగ్గు చూపాలి



### – జిల్లా వ్యవసాయాధికారి భాస్కర్

**సారంగాపూర్, జూలై 14 (ప్రజా జ్యోతి):** రానున్న రోజుల్లో ఎల్ నినో ప్రభావం తీవ్రం కానుండటంతో రైతులు అప్రమత్తమై ప్రత్యామ్నాయ ఆరుతడి పంటల సాగుకు సన్నద్ధం కావాలని జిల్లా వ్యవసాయాధికారి భాస్కర్ పిలుపునిచ్చారు. మంగళవారం సారంగాపూర్ మండలం కోనాపూర్ రైతువేదికలో నిర్వహించిన 'రైతునేస్తం' వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఐఎండీ శాస్త్రవేత్త డాక్టర్ శ్రావణి రైతులతో నేరుగా మాట్లాడి ప్రస్తుత వాతావరణ పరిస్థితులపై దిశా నిర్దేశం చేశారు.

**వర్షాలు తగ్గుముఖం.. భూగర్భ జలాలు పతనం**

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. జూలై, ఆగస్టు మాసాలలో ఎల్ నినో ప్రభావం మరింత పెరగనుందని, దీనివల్ల వర్షాలు పడే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం ఐఎండీ శాస్త్రవేత్త డా. శ్రావణి మాట్లాడుతూ.. ఎల్ నినో కారణంగా వానలు పడే సూచనలు క్షీణించాయని, జూలై 20 తర్వాత వర్షం పడేందుకు కేవలం 50 శాతం మాత్రమే అవకాశం ఉందన్నారు. రానున్న 15 రోజుల్లో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోతే జగిత్యాల జిల్లాలో భూగర్భ జలాలు మరో అర మీటరు మేర పడిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

**వరి వద్దు.. ఆరుతడి పంటలే ముద్దు**

కరువు పరిస్థితులను తట్టుకునేలా రైతులు తమ పంట మార్పిడి ప్రణాళికను మార్చుకోవాలని మంత్రి సూచించారు. ఎక్కువ నీరు అవసరమయ్యే వరి, పత్తి వంటి పంటల జోలికి వెళ్లకుండా.. తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలను ఎంచుకోవాలన్నారు. రైతులు ప్రధానంగా పెసర్లు, కందులు, అలసందలతో పాటు చిరుధాన్యాలైన జొన్నలు, సజ్జలు పండించడం ద్వారా నష్టాల నుంచి గట్టెక్కవచ్చని స్పష్టం చేశారు. జిల్లా వ్యవసాయాధికారి భాస్కర్ మాట్లాడుతూ.. లభ్యంగా ఉన్న నీటి వనరులను బట్టి రైతులు తెలివిగా వ్యవసాయం చేయాలని, సాంప్రదాయ పంటలను పక్కన పెట్టి ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపాలని కోరారు .హాజరైన ప్రముఖులుఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ప్రదీప్ రెడ్డి, కోనాపూర్ సర్పంచ్ ఆకుల రమేష్, కోనాపూర్ పీఏసీఎస్ చైర్మన్ జి. మల్లారెడ్డి, స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారులు, మరియు గ్రామానికి చెందిన రైతులు పాల్గొన్నారు.

# ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించేలా పనిచేయాలి: చల్మెడ లక్ష్మీనరసింహారావు



**కథలాపూర్, జులై 14(ప్రజాజ్యోతి):** కథలాపూర్ మండలంలోని గంభీర్పూర్, తాండ్రియాల్, కలికోట, ఇప్పపల్లి, అంబరిపేట, తూర్తి గ్రామాల పోలింగ్ బూత్ ఏజెంట్లు, పార్టీ సభ్యుల కోసం మంగళవారం ప్రత్యేక సమావేశాన్ని బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించే దిశగా పనిచేయాలని అన్నారు. ఎస్ఐఆర్ కార్యక్రమంపై ప్రతి ఓటరికి పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ఓటర్ల జాబితాపై బూత్ లెవల్ ఏజెంట్లకు పూర్తి అవగాహన ఉండాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే, బూత్ లెవల్ అధికారులు, ఏజెంట్లు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలోమండల సీనియర్ నాయకులు మామిడిపెల్లి రవి, కిరణ్ రవి, పోతూ శేఖర్, సత్యనారాయణ, సర్పంచులు, పార్టీ కార్యకర్తలు, బూత్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఎస్‌బీ ముద్ద చర్మవ్యాధి నివారణ టీకాల కార్యక్రమం ప్రారంభం



**గొల్లపెల్లి జూలై 14 ప్రజాజ్యోతి** గొల్లపెల్లి మండలం వెంగాళాపూర్ గ్రామం లో వెటర్నరీ డాక్టర్ రాజశ్రీ మాట్లాడుతు ప్రాణాంతకంగా మారే ఎల్ఎస్‌బీ (లంపీ స్కిన్ డిసీజ్) ముద్ద చర్మవ్యాధి నివారణకు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామంలోని ఆవులు గేదెలకు వెటర్నరీ వైద్యులు ప్రత్యేకంగా ఎల్ఎస్‌బీ నివారణ టీకాలు వేశారు వెటర్నరీ వైద్యులు మాట్లాడుతూ ఎల్ఎస్‌బీ వైరస్ సోకిన పశువుల్లో జ్వరం శరీరంపై ముద్దలు పాల ఉత్పత్తి తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు వ్యాధి వ్యాప్తిని అరికట్టేందుకు ప్రతి పశువుకు తప్పనిసరిగా టీకా వేయించుకోవాలని సూచించారు పశుపోషకులు తమ పశువులను సమీప పశువైద్యశాలకు తీసుకువచ్చి ఉచితంగా టీకాలు వేయించుకోవాలని పశువుల్లో అనారోగ్య లక్షణాలు కనిపిస్తే వెంటనే వెటర్నరీ వైద్యులను సంప్రదించాలని అధికారులు కోరారు ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సిబ్బంది డాక్టర్ రాజశ్రీ విజయ్ గ్రామ సర్పంచ్ మేడిపెల్లి రాంరెడ్డి ఉప సర్పంచ్ ఇనుగంటి గంగయ్య వనపర్తి ప్రసాద్ మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## నమస్తే డే వేడుకలు ఘనంగా..

## పారిశుధ్య కార్మికులకు పీపీఈ కిట్ల పంపిణీ



**మెట్‌పల్లి, జూలై 14, ప్రజా జ్యోతి:** మెట్‌పల్లి పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి ఆధ్వర్యంలో మంగళవారం "నమస్తే డే సెలబ్రేషన్స్" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు నిరంతరం శ్రమిస్తున్న పారిశుధ్య కార్మికుల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ వారికి పర్సనల్ ప్రొటెక్టివ్ ఎక్విప్మెంట్ కిట్లను పంపిణీ చేశారు. పారిశుధ్య కార్మికులు ప్రజారోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి సేవలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, వార్డు కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, పురపాలక సంఘ అధికారులు, సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మికుల సేవలను అభినందిస్తూ, భద్రతా పరికరాలను విధి నిర్వహణలో తప్పనిసరిగా వినియోగించాలని అధికారులు సూచించారు.

## పొతారంలో మహిళపై మిరపపొడి చల్లి గొలుసు దొంగతనం యత్నం

**సారంగాపూర్, జూలై 14 (ప్రజా జ్యోతి):** హోటల్ నడుపుకునే మహిళపై మిరపపొడి చల్లి బంగారు గొలుసు దొంగిలించడానికి యత్నించిన ఘటన పొతారం గ్రామంలో జరిగింది. ఎస్.ఐ. పి.గీత తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన దువ్వక రజిత (30) అనే మహిళ తన హోటల్‌లో ఉండగా, మంగళవారం మధ్యాహ్నం 1:30 గంటలకు ఒక గుర్తుతెలియని వ్యక్తి వచ్చి అంబర్ అడిగాడు. ఆమె ఇవ్వబోతుండగా ముఖంపై మిరపపొడి చల్లి. అనంతరం కత్తెరతో పుస్తెల త్రాడు కోయడానికి, గొలుసు లాక్కోవడానికి ప్రయత్నించాడు. రజిత గొలుసును గట్టిగా పట్టుకుని గట్టిగా అరువడంతో నిందితుడు భయపడి పారిపోయాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ. తెలిపారు.

## డబ్బుతిమ్మయపల్లిలో వృద్ధుడి దారుణ హత్య



**కొడిమ్యాల, జూలై 14,(ప్రజాజ్యోతి):** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం డబ్బుతి మ్మయపల్లి గ్రామంలో మంగళవారం వృద్ధుడి హత్య స్థానికంగా కలకలం రేపింది. గ్రామానికి చెందిన కాంపెల్లి హనమయ్య (70)పై అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తలపై బలంగా దాడి చేయడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న మల్యాల సీఐ, స్థానిక ఎస్సై నరేష్ కుమార్ సిబ్బందితో కలిసి ఘటనాస్థలాన్ని పరిశీలించారు. మృ తదేహాన్ని స్వాధీనం చేసుకుని తదుపరి చర్యలు చేపట్టారు. గ్రామస్థుల కథనం ప్రకారం భూవివాదం నేపథ్యంలో ఈ ఘటన చోటుచేసుకుని ఉండవచ్చని చర్చ జరుగుతోంది. అయితే హత్యకు గల ఖచ్చితమైన కారణాలపై దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# 16వ ఆర్థిక సంఘం నిధులను సమర్థ వంతంగా వినియోగించాలి ఎంపీడీవో రామకృష్ణ

**(కోరుట్ల రూరల్ , ప్రజా జ్యోతి,జులై 14)** గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక జిపిడిపి, బ్లాక్ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక బిపిడి పి రూపకల్పనపై సర్పంచులు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులకు కోరుట్ల మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీడీవో వోదెల రామకృష్ణ అవగాహన కల్పించారు. 16వ ఆర్థిక సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా గ్రామ, మండల స్థాయిలో సమగ్ర అభివృద్ధి ప్రణాళికలను ప్రజల భాగస్వామ్యంతో రూపొందించాలని సూచించారు. గ్రామసభల ద్వారా స్థానిక అవసరాలను గుర్తించి, వాటికి ప్రాధాన్యతనిస్తూ జిపిడిపి, బీపీడీపీ లను సిద్ధం చేయాలని తెలిపారు. అలాగే నిధులను పారదర్శకంగా, సమర్థవంతంగా వినియోగించి గ్రామాలు, మండలాల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రాజశేఖర్,ఏపీఎం సమతా,కార్యాలయ సూపరిండెంట్ చక్రధర్ ఏఈ సుచరిత్ ఆయా గ్రామాల సర్పంచులు మండల అధికారులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

**(కోరుట్ల రూరల్, ప్రజా జ్యోతి, జూలై 14)** కోరుట్ల మండలంలోని కల్లూరు గ్రామానికి చెందిన తపల మౌనిక గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యానికి గురికాగా నేడు 60,000 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును జగిత్యాల జిల్లా కాంగ్రెస్ ఇంచార్జ్ , తెలంగాణ వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువాడి నర్సింగరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో చిట్నేని రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, వైస్ చైర్మన్ పుల్లూరు వెంకటేష్, కాంగ్రెస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ డిసిసి ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా తమ్మెల ప్రశాంత్



**(కోరుట్ల రూరల్, ప్రజా జ్యోతి, జూలై 14)** కోరుట్ల మండలంలోని ఐలాపూర్ గ్రామానికి చెందిన తమ్మెల ప్రశాంత్ కాంగ్రెస్ పార్టీ డిసిసి ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నియమించబడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఈ గౌరవం దక్కడానికి కారణము టి పి సి సి డెలిగేట్ కల్వకుంట్ల సుచిత్రరావు అని ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. తాను ఆయన అడుగుజాడల్లో నడిచి ప్రజాసేవలో ముందుంటారని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా నియామకం.. బర్ల సూరికి ఘన సన్మానం

**మెట్‌పల్లి, జూలై 14, ప్రజా జ్యోతి:** జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీగా మెట్‌పల్లి పట్టణానికి చెందిన బర్ల సూరిని రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వం నియమించిన సందర్భంగా శనివారం మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి బర్ల సూరి చేసిన సేవలను గుర్తించి రాష్ట్ర నాయకత్వం ఈ బాధ్యతలు అప్పగించడం అభినందనీయమన్నారు. ఆయన కొత్త బాధ్యతల్లో విజయవంతంగా పనిచేసి పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు ఎండి రియాజ్, పలువురు వార్డు కౌన్సిలర్లు, పార్టీ నాయకులు బర్ల సూరికి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

